
తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, ఆగస్టు 26, 2025 | సంపుటి-1 సంచిక-257 పేజీలు-13
The Largest Readers Local Digital Daily



## పార్టీ సేవకురాలిగా...
# ప్రజా గొంతుకగా.. ఎమ్మెల్యే సునీతారెడ్డి

### నర్సాపూర్ డైనమిక్ మహిళా లీడర్‌గా గుర్తింపు

- అధికార పక్షానికి ధీటుగా పాలన
- సవాల్‌కు ప్రతిసవాల్ విసురుతూ సమాధానం
- రైతన్నలకు అండగా పోరాటం
- పార్టీ కార్యక్రమాల్లో ముందంజ
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డిపై ప్రత్యేక కథనం



3

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏకైక మహిళా ఎమ్మెల్యేగా, అందునా ఈ జిల్లాలో బీఆర్ఎస్ నుంచి ఏకైక మహిళా ఎమ్మెల్యేగా గెలుపొందిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి ప్రజల మనిషిగా, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకగా గుర్తింపు పొందారు. నర్సాపూర్ నియోజకవర్గం మొదటినుంచి సునీతారెడ్డికి మంచి పట్టున్న స్థానం. తన భర్త లక్ష్మారెడ్డి అకాల మృతితో రాజకీయ రంగప్రవేశం చేసిన సునీతారెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో డైనమిక్ నాయకు రాలిగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉంటూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎలుగెత్తి చాటుతున్నారు. మహిళా నేతగా, కార్యకర్తలకు అక్కగా, ప్రజా సమస్యలపై స్పందించే సౌమ్యురాలిగా పేరొందిన ఎమ్మెల్యే సునీతారెడ్డిపై సిరి ప్రత్యేక కథనం...

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

# ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యతనివ్వాలి



- వివిధ సమస్యలపై 96 దరఖాస్తులు స్వీకరణ
- కారుణ్య నియామకాల ప్రక్రియ వేగవంతం చేయాలి
- అంగన్వాడీ సెంటర్లలో మౌలిక వసతులు కల్పించాలి
- పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశం
- విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

7

# మట్టి గణపతే మహా గణపతి

- మట్టి వినాయకులను ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం
- శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకుందాం
- మత సామరస్యానికి పాటుపడుదాం
- జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు

7





## వనమహోత్సవం 100 శాతం
# పూర్తి చేయాలి

- ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాల ప్రోత్సాహం
- స్వచ్ఛంద సంస్థల సహకారంతో పర్యావరణ పరిరక్షణ
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

9

## రెవెన్యూ అధికారుల
# దాష్టికం!

### గిరిజన రైతుపై పోలీసులకు ఫిర్యాదు

- రాత్రి 8 గంటల వరకు పోలీస్ స్టేషన్‌లో బందీ
- క్షమాపణ చెబితేనే కేసు వాపసు
- సమస్యను పరిష్కరించమంటే కేసులా ?
- అధికారుల తీరుపై మండిపడుతున్న గిరిజనులు





రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నా, కొంతమంది రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, ధన దాహం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ సమస్యలను పరిష్క రించాలని కోరితే, ఏకంగా వారిపై పోలీసులకు ఫిర్యాదులు చేసి భయభ్రాం తులకు గురిచేస్తున్న దయనీయ పరిస్థితులు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా, పాపన్నపేట రెవెన్యూ కార్యాలయంలో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.

పాపన్నపేట, (సిరి న్యూస్)

2

## మట్టి వినాయకులను
# ప్రతిష్టిద్దాం

- పర్యావరణాన్ని కాపాడదాం
- శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి
- ఒకరి మత సాంప్రదాయాలను గౌరవించడమే మత సామరస్యం
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



9

# రెవెన్యూ అధికారుల దాష్టికం!

- రాత్రి 8 గంటల వరకు పోలీస్ స్టేషన్‌లో బంది
- క్షమాపణ చెబితేనే కేసు వాపసు
- సమస్యను పరిష్కరించమంటే కేసులా ?
- అధికారుల తీరుపై మండిపడుతున్న గిరిజనులు

## గిరిజన రైతుపై పోలీసులకు ఫిర్యాదు



**పాపన్నపేట, ఆగస్టు 25 (సిరి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నా, కొంతమంది రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, ధన దాహం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరితే, ఏకంగా వారిపై పోలీసులకు ఫిర్యాదులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్న దయనీయ పరిస్థితులు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా, పాపన్నపేట రెవెన్యూ కార్యాలయంలో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..టేక్మాల్ మండలం ముత్యాల బంధం తండాకు చెందిన గిరిజన రైతు రామావత్ సక్రు, గత కొంతకాలంగా పాపన్నపేట మండల పరిధిలోని లింగయ్య పల్లి గ్రామంలో పరిధిలో తన తల్లి పేరు మీద ఉన్న భూమిని తమ పేరు మీదకు మార్చాలని తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అనేక సార్లు దరఖాస్తు చేసుకున్నా, అధికారులు పట్టించుకోక పోవడంతో విసుగు చెందిన ఆయన సోమవారం ఇతర గిరిజన రైతులతో కలిసి రెవెన్యూ కార్యాలయానికి వచ్చారు. అక్కడ ఆర్ఐను ప్రశ్నించడంతో ఆయన ఆగ్రహించి రైతు తమను దుర్భాషలాడారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



### క్షమాపణ కోసం ఒత్తిడి...

పోలీసుల పిలుపు మేరకు రామావత్ సక్రు తన కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పోలీస్ స్టేషన్‌లోనే ఉండిపోయారు. దాదాపు 5 గంటల పాటు ఆయనను అక్కడ ఉంచడం తీవ్ర విమర్శలకు దారితీసింది. రాత్రి 8 గంటలకు స్టేషన్‌కు వచ్చిన ఆర్ఐ, రైతు క్షమాపణ చెబితేనే ఫిర్యాదును వెనక్కి తీసుకుంటానని ఒత్తిడి చేశారు. దీంతో భయపడిన రైతు రామావత్ సక్రు క్షమాపణ చెప్పక తప్పలేదు. ఆ తర్వాతే ఆర్ఐ తన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారు.

### అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం

ప్రభుత్వ జీతాలు తీసుకుంటున్న అధికారులు ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాల్సింది పోయి, వారిని పోలీసులకు అప్పగించడంపై పలువురు గిరిజన రైతు నాయకులు, స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూ సమస్య, దాని పరిష్కారం ఎలా ఉన్నా, ఒక రైతును 5 గంటలకు పైగా పోలీస్ స్టేషన్‌లో ఆవరణలో ఉంచి, క్షమాపణ చెప్పమని ఒత్తిడి చేయడం ఏ మాత్రం సమంజసం కాదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటన రెవెన్యూ అధికారుల అహంకారాన్ని, బాధ్యతారాహిత్యాన్ని మరోసారి బహిర్గతం చేసింది. ఈ విషయంపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారు వేచి చూడాల్సిందే.

# గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ సిద్ధి సిద్దిపేట

- అంగరంగ వైభవంగా ప్రమాణస్వీకార మహోత్సవం
- 102 మంది సభ్యులతో ప్రమాణ స్వీకారం
- ఇంకా కొంతమంది సభ్యులకు ఆహ్వానం
- నియమ నిబంధనల ప్రకారం సభ్యుల చేరిక

**సిద్ధిపేట, సిరి న్యూస్:** సిద్ధిపేట వీఎస్ ఎస్ కన్వెన్షన్ లో ఆదివారం రోజున గ్రేటర్ వైశ్య బిజినెస్ లీడర్స్ సిద్ధి సిద్ధిపేట చాప్టర్ ఛైర్మెన్ గా డా. మాంకాల నవీన్ కుమార్ వైస్ ఛైర్మెన్ ఆపరేషన్ గా గరిపల్లి లక్ష్మణ్ కుమార్ వైస్ ఛైర్మెన్ ఫైనాన్స్ గా తిప్పరాజు రంజిత్ కుమార్ లు జీవిబిఎల్ ఫౌండర్ మరియు సీఈఓ మంచి రాజశేఖర్ హైదరాబాద్ గారు ప్రమాణ స్వీకారం చేయించారు మిగతా సభ్యులు అందరినీ టైటాన్ కౌన్సిల్ అధ్యక్షులు జిల్లా ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు తదుపరి సిద్ధి చాప్టర్ ఛైర్మెన్ డా. మాంకాల నవీన్ కుమార్ అడ్వైసర్ లుగా దొంతుల బాలకిషన్ అయిత సత్యం లను వివిధ కార్య కలాపలా డైరెక్టర్లను అందులో భాగముగా ఆపరేషన్స్ కి చీకోటీ వంశీ కృష్ణ అయిత సంతోష్ వెన్యూ కి తోడుపూరి సంతోష్ కూర ఆత్మారాం, ఫైనాన్స్ కి మాంకాల సంతోష్ కుమార్ చకిలం వంశీ కుమార్ చాప్టర్ గ్రోత్ కి సోమ శివకుమార్ తొడుపునూరి రాజు లీడర్షిప్ మరియు రెఫరల్ కి యాంసాని సుధాకర్ రాజూరి నగేష్ మెంబర్షిప్ ఎదుగుదలకు బెజుగామ సాయికృష్ణ అయిత రామకృష్ణ ఈవెంట్స్ కి చింత సంకీర్త్ కొమరవెల్లి సాకేత్ గ్రీటింగ్స్ కి పుల్లూరి శ్రీనివాస్ చకిలం విజయ్ కుమార్ పబ్లిక్ రిలేషన్ కి గోపిశెట్టి బిక్షపతి తొడుపునూరి శ్రీనివాస్ డిజిటల్ ప్రమోషన్స్ మంచాల ఉదయ్ మంచాల సందీప్ లను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భముగా జీవిబిఎల్ ఫౌండర్ మరియు సీఈఓ మంచి రాజశేఖర్ హైదరాబాద్ మాట్లాడుతూ జీవిబిఎల్ ద్వారా క్రమశిక్షణతో కూడిన వ్యాపార అభివృద్ధి జరుగుతుంది అని దీని ద్వారా కొంత మదికి ఉపాధి కూడా కలుగుతుంది సభ్యుల వ్యాపార అభివృద్ధి కొరకు కావలసిన శిక్షణ శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తాము అని సంస్థ యొక్క నియమ నిబంధనలు పాటిస్తూ ముందుకు పోవాలని చెప్పారు. ఛైర్మెన్ వైస్ చైర్మన్లు డా మాంకాల నవీన్ కుమార్ వైస్ చైర్మన్లు తిప్పరాజు రంజిత్ కుమార్ గరిపల్లి లక్ష్మణ్ కుమార్ లు మాట్లాడుతూ ఈ కార్యక్రమం సభ్యుల ప్రోత్సాహంతో ఉత్సాహంగా నిర్వహించాం అని వీరితో పాటు డెకరేషన్ కి చింత సంకీర్త్ ఈవెంట్స్ కొమరవెల్లి సాకేత్, బోజనానికి బెజుగామ ప్రశాంత్ ఫోటో వీడియో లకు బుక్క శ్రీనివాస్ ఫ్లెక్సీ ప్రింట్స్ కి బుక్క సంతోష్ లు ఇతర మిత్రులు ప్రత్యేక సహకారం అందించారు ఈ సందర్భముగా అందరికీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమములో చాప్టర్ లాంచ్ అంబాసిండర్స్ అలుగూరి విజయ భాస్కర్ పల్లా శివకుమార్ టైటాన్ కౌన్సిల్ హైదరాబాద్ నుండి జిల్లా ప్రసాద్ చింత తరుణ్ క్రాంతి కుమార్ బి సంతోష్ కుమార్ నికీలు గుండా శ్రీనివాస్ గందేసిరి భారత్ కుమార్ కే. వేణుగోపాల్ ఆర్.ప్రసాద్ పి.కృష్ణ మోహన్, కపిల చాప్టర్ కరీంనగర్ నుండి ఎల్లంకి అనిల్ కుమార్ సాయి కృష్ణ పి సంతోష్ కుమార్, ప్రణవ చాప్టర్ హైదరాబాద్ నుండి టి శివ తేజ, డా.శాలిని రంజిత్ కుమార్ గార్లు అతిధులుగా హాజరు అయ్యి వారు మాట్లాడుతూ హృదయపూర్వక ఆనందం మరియు గౌరవంతో, సిద్ధి సిద్ధిపేట హెడ్టేబుల్ మరియు మొత్తం బృందానికి చాప్టర్ ఇన్‌స్టాలేషన్ విజయంపై శుభాభినందనలు తెలియజేశారు. 102 మంది సభ్యుల విజయవంతమైన చేర్పు కేవలం ఒక మైలురాయి మాత్రమే కాదు——మీ విజన్, కృషి, ఐక్యత మరియు అంకితభావానికి ప్రతీక అని అత్యుత్తమమైన ఆతిథ్యం, సమయ పాలన, ఆహ్లాదకరమైన విందు మరియు శ్రద్ధగా నిర్వహించిన ఏర్పాట్లు ఈ కార్యక్రమానికి ప్రత్యేక గౌరవాన్ని తీసుకొచ్చాయి. సభ్యులలో ఉన్న ఆత్మీయత, క్రమశిక్షణ మరియు సమైక్యత ఈ వేడుకను మరింత ప్రేరణాత్మకంగా తీర్చిదిద్దాయి అని ఇది ఇంకా ఎన్నో విజయాలకు, అభివృద్ధికి మార్గదారిగా నిలవాలని వారి భావాలను తెలియజేసి సభ్యులు అందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అందరూ కుటుంబ సమేతముగా పాల్గొని విజయవంతం చేశారు.

# పార్టీ సేవకురాలిగా...
# ప్రజా గొంతుకగా..
# ఎమ్మెల్యే సునీతారెడ్డి



## నర్సాపూర్ డైనమిక్ మహిళా లీడర్‌గా గుర్తింపు

- అధికార పక్షానికి ధీటుగా పాలన
- సవాల్‌కు ప్రతిసవాల్ విసురుతూ సమాధానం
- రైతన్నలకు అండగా పోరాటం
- పార్టీ కార్యక్రమాల్లో ముందంజ
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డిపై ప్రత్యేక కథనం

**ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏకైక మహిళా ఎమ్మెల్యేగా, అందునా ఈ జిల్లాలో బీఆర్ఎస్ నుంచి ఏకైక మహిళా ఎమ్మెల్యేగా గెలుపొందిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి ప్రజల మనిషిగా, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకగా గుర్తింపు పొందారు. నర్సాపూర్ నియోజకవర్గం మొదటినుంచి సునీతారెడ్డికి మంచి పట్టున్న స్థానం. తన భర్త లక్ష్మారెడ్డి అకాల మృతితో రాజకీయ రంగప్రవేశం చేసిన సునీతారెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో డైనమిక్ నాయకురాలిగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉంటూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎలుగెత్తి చాటుతున్నారు. మహిళా నేతగా, కార్యకర్తలకు అక్కగా, ప్రజా సమస్యలపై స్పందించే సౌమ్యురాలిగా పేరొందిన ఎమ్మెల్యే సునీతారెడ్డిపై సిరి ప్రత్యేక కథనం...**





**(ప్రత్యేక ప్రతినిధి -సిరిన్యూస్)** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం రాజకీయ ఉద్ధండులకు పెట్టింది పేరు. ఈ నియోజకవర్గంలో కమ్యూనిస్టు ఎమ్మెల్యేగా చిలుముల విఠల్‌రెడ్డి ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది మంచి పట్టు సాధించారు. ఈ నియోజకవర్గం నుండి ఎందరో రాజకీయ నాయకులు పుట్టుకొచ్చారు. అందులో వాకిటి లక్ష్మారెడ్డి జడ్పీటీసీగా ఎదిగి ఉమ్మడి జిల్లాలోనే మంచి పేరు పొందారు. ఆయన అకాల మరణంతో లక్ష్మారెడ్డి భార్య సునీతారెడ్డి రాజకీయ రంగప్రవేశం చేసి వరుసగా మూడు పర్యాయాలు కమ్యూనిస్టు కంచుకోటను బద్దలుకొట్టి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాజకీయంగా ఆమెకు కలిసిరావడంతో ముగ్గురు సీఎంల కేబినేట్‌లో మంత్రిగా పనిచేయడం విశేషం. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. సునీతా లక్ష్మారెడ్డిని 2020 డిసెంబర్ 28న తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమితురాలైంది. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చుంటే మంత్రి పదవి దక్కేదని ప్రచారం సాగింది.


### ప్రజల గొంతుకై...

నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ప్రభుత్వానికి ప్రతిపక్ష పాత్ర పోషిస్తూనే మరోవైపు ప్రజల, రైతుల గొంతుకై పోరాటం సాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు అవుతున్నా నియోజకవర్గంలో ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరుకు కృషి చేస్తున్నారు. మరోవైపు నియోజకవర్గంలో ప్రొటోకాల్ పేరుతో అధికార పార్టీ నేతల నుండి ఎదురవుతున్న సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నారు. అలాగే ఇటీవలిగా రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో రైతులకు మద్దతుగా నర్సాపూర్‌లో, చిలప్‌చేడ్‌లో రైతులతో కలిసి ధర్నా చేపట్టి తానున్నానంటూ భరోసా కల్పించారు. అలాగే భారీ వర్షాలకు నర్సాపూర్ పట్టణంలో పలు కాలనీలలో ఇండ్లోకి నీరు చేరి ఇబ్బందులకు గురవడంతో నష్టపోయిన బాధితులకు ఆర్థిక సహాయం అందించారు. అలాగే వెల్దుర్తి మండలం పోతులబోగుడ ప్రధాన రహదారి తెగిపోవడంతో అధికారులతో సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టడం జరిగింది. ఇలావుండగా పార్టీ పిలుపునిచ్చే ప్రతీ కార్యక్రమాన్ని తన బాధ్యతగా భావించి నిర్వహిస్తున్నారు. ఇటీవల మెదక్ జిల్లా కేంద్రంలో రైతు మహాధర్నా కార్యక్రమానికి నియోజకవర్గం నుండి భారీ ఎత్తున కార్యకర్తలను, రైతులను తరలించి విజయవంతం అయ్యేలా చేశారు.



### అధికార పక్షానికి ధీటుగా..

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎక్కడా లేని విధంగా నర్సాపూర్ నియోజకవర్గంలో విచిత్రమైన రాజకీయ పరిస్థితి నెలకొంది. అధికారికంగా ఏ కార్యక్రమం జరిగినా ఇక్కడ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ప్రొటోకాల్ రగడ జరుగుతూనే ఉంది. ఇప్పటికే చాలా సందర్భాలలో ఉద్రిక్త పరిస్థితులు సైతం ఏర్పడ్డాయి. ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యేగా సునీతారెడ్డికి అర్హత ఉంది. అయితే అధికార పార్టీ నేతలు సైతం ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఇరువర్గాల మధ్య గొడవ జరుగుతుంది. ఈ విషయంలో అధికార పార్టీ నేతలకు ధీటుగా సునీతారెడ్డి సమాధానం ఇవ్వడం, తన కార్యకర్తలకు ఏదైనా ఇబ్బంది ఏర్పడితే ఊరుకునేది లేదంటూ గట్టిగానే ఎదురు తిరుగుతున్నారు.



The Largest Readers Local Digital Daily
సిరి |4|
# పటాన్ చెరు
పటాన్ చెరు, రామచంద్రపురం, అమీన్ పూర్, జిన్నారం, బొల్లారం, గుమ్మడిదల, గుమ్మడిదల రూరల్
మంగళవారం, ఆగస్టు -26-2025 www.Siridaily.com



## రూ.60 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**రామచంద్రాపురం ఆగస్టు 25, (సిరి న్యూస్):** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో కాలనీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సాయిబాబా నగర్ కాలనీలో, కొల్లూరులో 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న యు జి డి, సీసీ రోడ్లు, బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, వెలిమల పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్ రెడ్డి, నాగరాజు, రవీందర్ రెడ్డి, కొమరయ్య, శ్రీశైలం, మల్లారెడ్డి, శ్రీ పాల్ రెడ్డి, కొల్లూరు మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఎంపీటీసీ నరసింహ, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ నయీముద్దీన్

## అనుమతులు తప్పనిసరి

**జిన్నారం, సిరి న్యూస్ :** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా సోమవారం శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సీఐ నయీముద్దీన్ మాట్లాడుతూ.గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరిగేలా సహకరించాలన్నారు. ఎస్సై హనుమంతు మాట్లాడుతూ, మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. లా అండ్ ఆర్డర్ నిబంధనలు పాటించి ఉత్సవాలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గణేష్ మండప నిర్వాహకులు, విద్యుత్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయాలి

**గుమ్మడిదల రూరల్ , ఆగస్టు 25 ( సిరి న్యూస్ )** రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలల కమిషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న డీలర్లు కమిషన్ త్వరగా విడుదల చేయాలని గుమ్మడిదల మండల పరిధిలోని వివిధ గ్రామాల డీలర్లు అందరూ కలిసి సోమవారం తహసిల్దార్ పరమేశంకి వినతి పత్రం అందజేశారు ప్రభుత్వ ఉత్తర్వుల కనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్ మే నెల వారీగా బియ్యం పంపిణీ చేయగా 2025 జూన్ జూలై ఆగస్టు మూడు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం ఉదయం 7 నుండి 10 గంటల వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగింది ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదు అని తెలిపారు గడిచిన ఐదు నెలల కమిషన్ అలాగే ప్రతి నెల కమిషన్ ఏ నెలలో ఆ నెల డీలర్ ఖాతాలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి విడుదల చేయాలని డీలర్ల ఖాతాలో జమ అయ్యేవిధంగా చూడాలని గుమ్మడిదలా తాసిల్దార్ పరమేశంకి వినతి పత్రం రూపంలో తెలిపారు

## ప్రకృతి హితమే పండగల పరమార్థం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్



**రామచంద్రాపురం ఆగస్టు 25, (సిరి న్యూస్):** హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగ వెనుక ఒక పరమార్థం దాగి ఉందని, వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణసహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూ డెం మహిపాల్ రెడ్డి కోరారు. వినాయక చవితిని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సాయిబాబా నగర్ కాలనీలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రసాయనలతో కూడిన ప్రతిమలను చెరువులలో నిమజ్జనం చేయడం మూలంగా జంతుజాలం చనిపోవడంతో పాటు, నీటి కాలుష్యం ఏర్పడుతుం దన్నారు. జిహెచ్ఎంసి, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రజలందరికీ ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, వెలిమల పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్ రెడ్డి, నాగరాజు, రవీందర్ రెడ్డి, కొమరయ్య, శ్రీశైలం, మల్లారెడ్డి, శ్రీ పాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయాలి

### రేషన్ డీలర్స్ అసోసియేషన్



**సిరి న్యూస్, జిన్నారం :** తెలంగాణ రాష్ట్ర డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలల కమిషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న డీలర్లు కమిషన్ త్వరగా విడుదల చేయాలని తెలంగాణ డీలర్లు పటాన్చెరు నియోజకవర్గంలో జిన్నారం మండలం రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో మండల డీలర్లు అందరూ కలిసి మండల రెవెన్యూ అధికారికి విన్నవించారు తెలంగాణ రాష్ట్రంలో 17200 మంది రేషన్ డీలర్లు ఉన్నారు ప్రభుత్వ ఉత్తర్వుల కనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్ మే నెల వారీగా బియ్యం పంపిణీ చేయడం జరిగింది ఆ తర్వాత 2025 జూన్ జూలై ఆగస్టు మూడు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం ఉదయం 7 నుండి 10 గంటల వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగింది ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదు కమిషన్ ఏ నెలలో డీలర్ ఖాతాలో ఆనెల జమ చేయాలని రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దయచేసి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్లు ఇచ్చే కమిషన్ను వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి విడుదల చేయాలని డీలర్ల ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని జిన్నారం మండల డీలర్లు కోరారు.

## రైతులకు న్యాయం చేయాలి

- బీజేపీ సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి

**జిన్నారంచ, సిరి న్యూస్ :** జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో బిజెపి నాయకులు ర్యాలీగా వచ్చి జిన్నారం తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో 1వ సర్వేనెంబర్ రైతులకు మాయ మాటలు చెప్పి అన్యాయంగా సాగు చేసుకుంటున్న రైతుల దగ్గర నుంచి భూములను లాక్కొని పరిశ్రమలకు ఇవ్వడం సరైనది కాదని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపోయిన రైతులకు వేరే దగ్గర పొజిషన్ చూపిస్తామని రెండు సంవత్సరాలు నుంచి అధికారులు రైతులను పట్టించుకోకపోవడంతో రైతులు రోడ్డున పడ్డారు ఇకనైనా రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు దేశ్ పాండే జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి మండల అధ్యక్షులు జగన్ రెడ్డి నర్సింగరావు బిజెపి నాయకులు రైతులు పాల్గొన్నారు



రైతులతో మాట్లాడుతున్న గోదావరి అంజిరెడ్డి జిన్నారం రైతులకు న్యాయం చేయాలి


పాదయాత్రలో చేస్తున్న కాటా దంపతులు

# ప్రజల శ్రేయస్సు, బాగుకోసం పాదయాత్ర

## రుద్రారం శ్రీ వరసిది వినాయక దేవాలయానికి (గణేష్ గడ్డ) పాదయాత్రగా చేరుకున్న "కాట దంపతులు"

**అమీన్ పూర్ ఆగస్టు 25 (సిరిన్యూస్)** సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ వినాయక్ నగర్ లోని వారి స్వగృహం నుండి రుద్రారం లోని శ్రీ వరసిద్ధి వినాయక (గణేష్ గడ్డ ) దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు, వారికి తోడు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ రుద్రారం గ్రామంలోని రామాలయం వద్ద పాదయాత్రలో చేరి, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి రుద్రారం శ్రీ గణేష్ దేవాలయం వరకు పాదయాత్రగ వెళ్ళారు. ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ లోక కళ్యానార్థమై, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తూ, అందరూ బాగుండాలి అందులో మేముండాలి అనె సంకల్పంతో ఈ పాదయాత్ర చేపట్టడం జరిగిందని, దీనిలో ఎలాంటి రాజకీయ ఆపేక్ష, లబ్ది వంటివి ఏమీ లేవని కేవలం ప్రజా శ్రేయస్సు గురించి పాదయాత్ర చేపట్టామని తెలిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల, గ్రామ స్థాయి పార్టీ, అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, ఆత్మ కమిటీ సభ్యులు, నియోజక వర్గస్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


భక్తులకు అన్నదాన వితరణ చేస్తున్న కాట దంపతులు

# తిరుమల పేపర్ పరిశ్రమ నుండి బూడిద వర్షం

- రైతుల పంటలు నాశనం

**గుమ్మడిదల రూరల్, ఆగస్టు 25 (సిరి న్యూస్):** గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామంలో తిరుమల పేపర్ పరిశ్రమ నుండి వస్తున్న నల్లటి బూడిద వర్షం కారణంగా గ్రామ ప్రజలు,రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిశ్రమ నుంచి వెలువడుతున్న ధూళి, పొగల వల్ల పక్కనే ఉన్న పంట పొలాలు నాశనం అవుతుండగా పశువులు కూడా అనారోగ్యానికి గురవుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా పరిశ్రమ నుంచి వచ్చే రసాయన బూడిద వర్షపు నీటితో కలసి పంట పొలాల్లోకి ప్రవహిస్తోంది. దీంతో పంటలు ఎండిపోయి రైతులు నష్టపోతున్నారు. పటేల్ చెరువులోకి కూడా బూడిద కలిసిపోవడం వల్ల చెరువు నీటిని తాగే పశువులు వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నాయి. గ్రామస్తులు మాట్లాడుతూ రాత్రింబవలు పరిశ్రమ నుంచి వచ్చే బూడిద కారణంగా ఇంటి బయట ఉన్న నీళ్ల డ్రమ్ములు, బట్టలు నల్లగా మారుతున్నాయి. పిల్లలు, వృద్ధులు దగ్గు, దమ్ము, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు, పిసిబి (పాల్యూ షన్ కంట్రోల్ బోర్డు) వారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పరిశ్రమపై తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.


పరిశ్రమ అనుకుని ఉన్న చెరువు ఎంట్రీ






నల్లగా మారిన చెరువు


పాడైపోయిన వరి పంట


పరిశ్రమ గోడ నుండి వదులుతున్న ఫోటో


చెరువులోకి ప్రవహిస్తున్న దృశ్యం

# పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రవీందర్ రెడ్డి

**రామచంద్రాపురం ఆగస్టు 25 (సిరి న్యూస్):** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని కుల మతాలకు అతీతంగా నిర్వహించుకునే గణపతి నవరాత్రులను శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించుకునేలా ఏర్పాటు చేసుకోవాలని బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం. రవీందర్ రెడ్డి సూచించారు.సోమవారం కెబిఆర్ కాలనీలోని సాయి బాబా దేవాలయంలో స్థానికులతో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వినాయక మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ సౌకర్యాలు కలిపిస్తుందని, నాణ్యమైన విద్యుత్ పరికరాలు వాడి ఆ సదుపాయాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలని చెప్పారు.స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శబ్ద కాలుష్యం లేకుండా వినాయక నవరాత్రులు నిర్వహించుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు మండపాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా కమిటీ సభ్యులు స్వీయ నియంత్రణ చేయాలని అన్నారు. ముందుగా బొల్లారం మున్సిపల్ రెవిన్యూ అధికారి నరసింహులు మాట్లాడుతూ నిమజ్జనానికి మున్సిపల్ శాఖ తరుపున ఆయా ప్రాంతంలో అన్ని ఏర్పాట్లు చేసామని, ఎలాంటి అసౌకర్యలు ఉన్నా తమ ద్రుష్టికి తీసుకురావాలన్నారు.మండపాల వద్ద ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని బొల్లారం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రామకృష్ణ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్లు దశరథ్,కిష్టా రెడ్డి, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్, స్థానిక నాయకులు శేషా రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మున్సిపల్ పరిధిలోని ఆయా వినాయక కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిరి |6| పటాన్ చెరు

The Largest Readers Local Digital Daily

పటాన్ చెరు, రామచంద్రపురం, అమీన్ పూర్, జిన్నారం, బొల్లారం, గుమ్మడిదల, గుమ్మడిదల రూరల్

మంగళవారం, ఆగస్టు -26-2025 www.Siridaily.com


# రైతులకు న్యాయం చేయండి

- తహసీల్దార్ పరమేశంకి వినతి




రైతులకు న్యాయం చేయండి తహసీల్దార్ పరమేశానికి వినతి పత్రం అందజేత

**గుమ్మడిదల రూరల్ , ఆగస్టు 25 ( సిరి న్యూస్ )** మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర భాజపా పార్టీ పిలుపుమేరకు సోమవారం గుమ్మడిదల మండల అధ్యక్షుడు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో గుమ్మడిదల బస్టాండ్ ఆవరణంలోని ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రాంగణం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ వ్యక్త ప్రబారి గోవర్దన్ రెడ్డి హాజరై యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం మండల అధ్యక్షుడు కావలి ఐదేశ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు మండలంలోని వివిధ గ్రామాలలో గల సమస్యలపై ముఖ్యంగా అన్నారం గ్రామంలోని 261 సర్వే నంబర్లు సుమారు 115 మంది రైతులు ఉంటే 29 మంది రైతులకు మాత్రమే భూభారతి కొత్త పాస్ బుక్కులు వచ్చాయి మిగతా రైతులకు భూభారతి కొత్త పాస్ బుక్కులు ఇవ్వలేదు అలాగే నల్లవల్లి ప్యారా నగర్ లో నిర్మిస్తున్న డంపింగ్ యార్డ్ వ్యతిరేకంగా 203 రోజులుగా రైతులు ధర్నా నిర్వహిస్తున్నారు. ఇప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదంటూ తెలిపారు అనంతరం బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పలుగు గోవర్దన్ రెడ్డి మాట్లాడుతూ గుమ్మడిదల నుండి కానుకుంట వరకు డబల్ రోడ్డు వేస్తామని హామీ ఇచ్చినా ప్రస్తుత ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గత హయాంలో మాట ఇచ్చారు కానీ ఇప్పటివరకు కనుకుంట రోడ్డుకు మరమ్మతులు జరగలేదు గుమ్మడిదల నుండి కానుకుంట అనంతరం నవపేట్ వీర రెడ్డి పల్లి మల్లె గూడెం వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి అది ఆరోజు గుండా వెళ్లాలంటే ప్రజలు అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని వాహనాలు నడుపుతున్నారు రైతులు తమ పంటను పండించి అమ్ముకోవడానికి వెళ్లాలన్నా అష్ట కష్టాలు పడుతున్నారు ఇప్పటికైనా కానుకుంట రోడ్డుకు మోక్షం కల్పించి రోడ్డు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పలుగు గోవర్దన్ రెడ్డి గుమ్మడిదల మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సార సృజన లక్ష్మి నాయకురాలు అనిత ఉపాధ్యక్షులు సంజీవ మాజీ మండల ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి సీనియర్ నాయకులు బండి మాధవ రెడ్డి ముత్యాల గౌడ్ జనార్దన్ రెడ్డి సాయిబాబా గౌడ్ గంగా గౌడ్ వీరారెడ్డి బూత్ అధ్యక్షులు సామల సత్యనారాయణ యాదిరెడ్డి జగదీష్‌రెడ్డి భానుచందర్ నారాయణ యాదగిరి సురేష్ పార్టీ కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.




## పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- పటాన్ చెరు డీఎస్పీ ప్రభాకర్

**పటాన్ చెరు, ఆగస్టు 25, (సిరి న్యూస్)** వచ్చే వినాయక చవితి పండుగ ను అన్ని వర్గాల వారు సమన్వయము తో ముందుకు వెళ్లి ప్రశాంతంగా జరుపుకోవాలని డీ ఎస్ పీ ప్రభాకర్ అన్నారు. సోమవారం నాడు స్థానిక ముదిరాజ్ భవన్ లో వినాయక మండపం నిర్వాహకులు, వివిధ శాఖల అధికారుల తో కలిసి సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. పండుగ సందర్భంగా చేయవలసిన పనులు, చేయకూడని పనులను ఆయన అందరికీ వివరించి చెప్పారు.ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ వినాయక రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లాలు నాయక్, నలుగురు ఎస్ఐ లు, జీ ఎచ్ ఎం సి డిప్యూటీ కమిషనర్ మండల విద్యుత్ శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ డిప్యూటీ తహశీల్దార్, తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**రామచంద్రాపురం ఆగస్టు 25, (సిరి న్యూస్):** దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని.. ప్రతి ఒకరు దైవ చింతన పెంపొందించుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల తండాలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం, భవానీ మాత దేవాలయం వార్షికోత్సవం, బోనాల పండుగల కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే జీఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. దేవాలయము అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్లు లచ్చి రామ్, రవీందర్ రెడ్డి, బాబ్జీ, కొమరయ్య, చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పోచమ్మ తల్లికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

పటాన్ చెరు, ఆగస్టు 25, (సిరి న్యూస్) : పటాన్చెరు పట్టణం పరిధిలోని శాంతినగర్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఆయన తో పాటు ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి, నర్రా బిక్షపతి, నరసింహారెడ్డి, శంకరప్ప, అంజిరెడ్డి, కాలనీ ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు హాజరైనారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు

**పటాన్ చెరు, ఆగస్టు 25 (సిరి న్యూస్) :** విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యం కల్పించి వారి బంగారు భవిష్యత్తు కు బాటలు వేసే విధంగా కృషి చేస్తున్నట్లు పటాన్చెరు నియోజక వర్గం బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి వెన్నవరం ఆదర్శ్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కే.సి.ఆర్ డబుల్ బెడ్ రూమ్ ఫేజ్ 1, 2ల లో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో భూమి ఆకాశం ఓర్ఫనేజ్ ట్రస్ట్ సహకారంతో, పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిరుపేద విద్యార్థికి తన వంతు సహాయం చేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో సుమారు 2,500 నోట్ పుస్తకాలు (ఒక్క విద్యార్థికి ఆరు పుస్తకాలు) పంపిణీ చేయగా, అదనంగా 8 రైటింగ్ బోర్డులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పలు సమస్యలు వివరించగా అధ్యాపకుల కొరత ఉందని తెలుపగా, వాటిని పరిష్కరించేందుకు పలువురు నాయకులు ముందుకు వచ్చారు. ప్రభుత్వం నుండి అధ్యాపకులు నియమించేవరకు బిఆర్ఎస్ యూత్ నాయకులు సాయి చరణ్ గౌడ్ ముగ్గురు ప్రైవేట్ అధ్యాపకులను స్పాన్సర్ చేయగా, ఆదర్శ్ రెడ్డి ఒక్కరిని, మాజీ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి ఒక్కరిని, మాజీ కౌన్సిలర్ ఉమేష్ ఒకరిని స్పాన్సర్ చేశారు. అలాగే బిఆర్ఎస్వి అధ్యక్షులు చెన్న రెడ్డి ఫర్నిచర్ కోసం ₹50,000 అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. దాతలు ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.. ఈ కార్యక్రమంలో రామచంద్ర పురం ఏం.ఈ.ఓ పి. పి.రాథోడ్, తెల్లాపూర్ బిఆర్ఎస్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు ఉమేష్, బాబ్జీ, శ్రీశైలం రవీందర్ రెడ్డి, సాగర్, మాజీ పి.ఏ.సి.ఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ మధు, బిఆర్ఎస్వి పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షులు చెన్నరెడ్డి, బిఆర్ఎస్ యూత్ నాయకులు సాయి చరణ్ గౌడ్, సాయి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, ఇంద్ర రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, డబుల్ బెడ్ రూం ఇంచార్జీలు అక్బర్ ఖాన్, రాజు, ఇమ్రాన్, షకీల్, లక్ష్మణ్, మోయిన్, కొల్లూరు ఫేజ్ 2 డిగ్నిటీ హౌసింగ్ సొసైటీ అడ్మిన్లు, తదితరులు పాల్గొన్నారు.








- వివిధ సమస్యలపై 96 దరఖాస్తులు స్వీకరణ
- కారుణ్య నియామకాల ప్రక్రియ వేగంవంతం చేయాలి
- అంగన్వాడీ సెంటర్లలో మౌలిక వసతులు కల్పించాలి
- పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశం
- విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందిచాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

# ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యతనివ్వాలి

**మెదక్ ఆగష్టు 25 (సిరి న్యూస్):** ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత నివ్వాలని,కారుణ్య నియామకాల ప్రక్రియ వేగంవంతం చేయాలని, అంగన్వాడీ సెంటర్లలో మౌలిక వసతులు కల్పన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ నగేష్,డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు,ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు.వివిధ సమస్యలపై 96 ఆర్జీలు పెట్టుకున్నారు.వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వేగం పెంచి,త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. కారుణ్య నియామకాల విషయంలో అవసరమైన చెక్లిస్ట్ తయారు చేసుకుని రూల్స్



పాటిస్తూ కారుణ్య నియామకాల భర్తీకి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని సంక్షేమ పాఠశాలలు వసతిగృహాలు రెసిడెన్షియల్ అంగన్వాడి సెంటర్లలో విద్యార్థులకు రుచి సూచీతో కలిగిన పరిశుభ్రమైన ఆహారం అందించాలని చెప్పారు.

**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా అంగన్వాడీ సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పన ప్రక్రియ**

పురోగతి సాధించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ కం కింద మంజూరైన 41 నూతన అంగన్వాడి భవన సముదాయాల నిర్మాణ ప్రక్రియ త్వరితగతిన ప్రారంభించేలా చూడాలన్నారు.మిషన్ వాత్సల్య కింద నిర్మాణం చేపట్టిన బాలల సదనం త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉన్న నిధు లను సద్వినియోగపరుస్తూ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లా అభివృద్ధి సంక్షేమలో అధికారులు భాగస్వాములై పని చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతే మహా గణపతి

- మట్టి వినాయకులను ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం
- శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకుందాం
- మత సామరస్యానికి పాటుపడుదాం
- జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు

**మెదక్ ఆగష్టు 25 (సిరి న్యూస్):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు మరియు ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంలో మెదక్ జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు అన్నారు.ఈ పండుగలు శాంతియుతంగా,మత సామరస్యంతో జరగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా



పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా మత పెద్దలు, కమ్యూనిటీ లీడర్లతో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి, పరస్పర గౌరవ భావనతో పండగలను జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి వినాయక విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ లేదా రసాయనాలతో తయారైన విగ్రహాలను ఉపయోగించరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వినాయక ప్రతిమను ప్రతిష్టించదలచిన వారు తప్పనిసరిగా పోలీసుల ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఇందుకోసం https://policeportal.tspolice.gov.in/index.htm లింక్ ద్వారా ఆన్లైన్లో సమాచారం అందించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.మండప నిర్మాణం రోడ్లపై,కాలిబాటలపై చేయరాదని, ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని మండప నిర్వాహకులకు సూచించారు. ప్రతి మండపంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, లౌడ్ స్పీకర్లు, డిజేలకు అనుమతి లేదని తెలిపారు.మైకులు, స్పీకర్లు తక్కువ శబ్దంతో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలన్నారు. పాఠశాలలు,కళాశాలలు, ఆసుపత్రులు,ప్రార్థనా మందిరాల వద్ద లౌడ్ స్పీకర్లు వాడరాదని స్పష్టం చేశారు. నిమజ్జనం రోజున చెరువుల వద్ద గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మండపాల వద్ద వాలంటీర్లు రాత్రిపూట ఉండేలా చూడాలని అన్నారు. టపాకాయలు కాల్చొద్దని,భద్రతా దృష్ట్యా అగ్ని నిరోధక ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని మండప నిర్వాహకులను ఆదేశించారు. పాతనేరస్తులను ముందస్తుగా బైండోవర్ చేయాలని, సమస్యలు సృష్టించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. అదేవిధంగా, యువత సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మరాదని,ఫార్వార్డ్ మెసేజ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రతి మండప నిర్వాహకులు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పండగలను జరపాలని, అనుమతి లేకుండా లక్కీ లాటరీలు,బలవంతపు చందాలు వసూలు చేయరాదని ఆయన చెప్పారు. మండపల వద్ద మత్తు పదార్థాలు సేవించడం,జూదం, అసాంఘిక కార్యక్రమాలు నిషేధమని హెచ్చరించారు. మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని ఎస్పీ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్, బీజేపీ నాయకుల బుద్ధి మార్చవయ్య గణపయ్య

- రాష్ట్రంలో ఏర్పడిన ఎరువుల కొరత తీర్చాలి
- విఘ్నేశ్వరుడి ప్రతిమకు వినతి పత్రం సమర్పించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే ఎం పద్మ దేవేందర్ రెడ్డి



**హవెలిఘనపూర్ ఆగస్టు 25 (సిరి న్యూస్)** : హవెలిఘనపూర్ మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఎం పద్మ దేవేందర్ రెడ్డి విఘ్నేశ్వరుడి ప్రతిమకు రాష్ట్రంలోఎరువుల కొరత తీరాలని కోరుకుంటూ వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ఎరువుల కొరత తీర్చడంలో కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు విఫలం అయ్యాయని మండిపడ్డారు.కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలకు నాయకులకు బుద్ధి రావాలని విఘ్నేశ్వరుడికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రైతంగం యూరియా కొరతతో కన్నీళ్లు పెడుతుందని అన్నారు.సొసైటీల వద్ద ఆగ్రోస్ కేంద్రాల వద్ద లైన్లో నిలబడాల్సిన దుస్థితి నెలకొంది అన్నారు.కెసిఆర్ 10సంవత్సరాల పాలనలో ఎన్నడూ యూరియా కొరత రాలేదు.రైతులకు రైతుబంధు రైతు బీమా ఇచ్చి రైతులను ఆదుకొని పంట పండించిన తరువాత పంటను కొని రైతు ఖాతాల్లో డబ్బులు వేసిన ఘనత కేసీఆర్ దేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రైతులు నాట్లు వేసిన నుండి ఇప్పటివరకు యూరియా కోసం రోడ్డెక్కిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకొందని పేర్కొన్నారు.లైన్లో చెప్పులు పెట్టుకుని భార్యాభర్తలు నిలబడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.కెసిఆర్ పాలనలో ఎన్నడు రోడ్డెక్కని రైతులు కాంగ్రెస్ పాలనలో రైతులకు బోనస్ ఇస్తామని మోసం చేసి ఆరు గ్యారెంటీలు 420 హామీలు అన్నారు.ఓ గణేశా ఏ ఒక్కటి నెరవేర్చలేరు. బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలకు బుద్ధి వచ్చే విధంగా రైతులకు యూరియా కొరత తీర్చాలని విగ్నేశ్వరుడికి భక్తితో కోరి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి,నాయకులు అంజాగౌడ్,కిష్టయ్య,మేకల సాయిలు,రామచంద్రారెడ్డి,సతీష్ రావు,జీవన్ రావు,గంగ.నరేందర్, రంజా,శ్రీనివాస్,సత్యం గౌడ్, లక్ష్మీనారాయణ,లింగారెడ్డి, కిషోర్,మోహన్ నాయక్,హనుమంత్ రెడ్డి, స్వామి నాయక్, రంజిత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడిగా

# బిస్పా పురుషోత్తం

- నూతన కార్యవర్గం ఎన్నిక
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తా
- నూతన అధ్యక్షుడు పురుషోత్తం



**కౌడిపల్లి ఆగస్టు 25 (సిరి న్యూస్):** కౌడిపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం సీనియర్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి స్వగృహంలో గ్రామ కార్యకర్తల సమక్షంలో ఏర్పాటు చేశారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎన్నిక పార్టీ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా బిస్పా పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా సంగప్ప, వడ్ల శేఖర్, అజ్మీర రమేష్, ప్రధాన కార్యదర్శిగా మాసన్న గారి హరీష్ కుమార్ , ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీకి పలువురు బిఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను అనుకరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు చిలుముల రాజిరెడ్డి, పోల నవీన్ కుమార్, మంగళ పర్తి సందీప్ కుమార్, మల్లికార్జున్ గౌడ్,డాక్యా నాయక్, రవి ,సత్యం,మీనాజ్, భారీ ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని యువ పారిశ్రామికవేత్తగా ఎదిగా

- విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించిన యువ పారిశ్రామికవేత్త నల్ల చెరువు రమేష్ గౌడ్



**వెల్దుర్తి ఆగస్టు 25 (సిరి న్యూస్) :** తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని పైకి వచ్చానని యూనివర్సల్ వాటర్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వెల్దుర్తి జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థి నల్ల చెరువు రమేష్ గౌడ్ తెలిపారు. సోమవారం వెల్దుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ లో 2024-25 సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ ద్వితీయ తృతీయ సాధించిన విద్యార్థులకు నగతు ప్రోత్సాకాలను అందజేశారు. తాను నిరుపేద కుటుంబానికి చెందిన వాడినని, కష్టపడి ఇష్టంతో చదువుకొని తన స్వశక్తితో అంచలు అంచలుగా పని చేసుకుంటూ ఎదిగానని తెలిపారు. అప్పట్లో చదువుకోవడానికి తమ తల్లిదండ్రుల వద్ద ఆర్థిక స్తోమత ఉండేది కాదని పనిచేసుకుంటూ కష్టపడి చదువుకోవడం తనకు తెలుసునని అందుకే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తనకు తోచినంత గత ఐదు సంవత్సరాలుగా పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు ప్రథమ 20000, ద్వితీయ 15000, తృతీయ 10,000, ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే పాఠశాలకు అవసరమైన సామాగ్రినీ ఇప్పటికే సమకూర్చానని ఇంకా అవసరం ఉన్న అందిస్తానని తెలిపారు. నేను కోరుకున్నది ఒక్కటే మీరు కూడా మంచిగా చదువుకొని మన గ్రామానికి మీ తల్లిదండ్రులకు చదువు నేర్పించిన ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నాను అని తను తెలిపారు. రమేష్ గౌడ్ సేవ పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య అలాగే ఉపాధ్యాయ బృందం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సంవత్సరం ప్రథమ గుంటుకు భవాని ద్వితీయ చంద్ర వర్ధన్ తృతీయ శ్రీ చరణ్ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు రమేష్ గౌడ్ నగదు ప్రోత్సాకాలను అందజేసి అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# దరఖాస్తులకు ఆహ్వానం



**చేగుంట ఆగస్టు 25 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా చేగుంట మండలం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంగ్లీష్, నర్సింగ్ పోస్టులకు, అర్హత గలవారు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. స్కూల్ యజమాన్యం స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి మాట్లాడుతూ పీజీ సి ఆర్ టి ఇంగ్లీష్, పి జి సి ఆర్ టి నర్సింగ్ పోస్టులకి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపినారు. పి జి సీ ఆర్ టి ఇంగ్లీష్ కు అర్హతలు సంబంధిత సబ్జెక్టులో పీజీ, బిఎడ్, టెట్ క్వాలిఫై అయినా అభ్యర్థులు అర్హులు అని, అలాగే పి జి సి ఆర్ టి నర్సింగ్ పోస్ట్ కి బీఎస్సీ నర్సింగ్ అర్హత గల వారు అని. ఈ పోస్ట్ లకు ఆసక్తి ఉన్న మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు సెల్ నెంబర్ 7660981739 కు సంప్రదించగలరు.

## రేషన్ డీలర్ల కమిషన్లు విడుదల చేయాలి

- రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు మండల డీలర్ల వినతి



**వెల్దుర్తి ఆగస్టు 25, (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో రేషన్ డీలర్లు తమ సమస్యలపై సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. తమకు రావలసిన ఐదు నెలల రేషన్ కమిషన్ నిధులు విడుదల కాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తమకు రావలసిన ఐదు నెలల కమిషన్ నిధులు విడుదల చేయాలని రెవిన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్ కు రేషన్ డీలర్లు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డీలర్లు కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ మండల అధ్యక్షుడు శేకులు, మహేష్ గౌడ్, రాజేందర్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేట రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి



**పెద్ద శంకరంపేట ఆగస్టు 25 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట తాసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జ్ తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు శంకరంపేట మండల డీలర్ అధ్యక్షులు పత్రికా విలేకరులకు తెలుపుతూ గత ఐదు(5 ) ఏప్రిల్ మే జూన్ జూలై ఆగస్టు నెలలుగా రేషన్ బియ్యం కమీషన్ రానందున ప్రతినెల హమాలి చార్జ్ షాప్ ల కిరాయి అప్పులు చేసి ఇబ్బందుల పాలయ్యారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 17.200 మంది రేషన్ డీలర్లు ఉన్నారు వెంటనే తెలంగాణ గవర్నమెంట్ డీలర్స్ ఏ నెల కానెల కమిషన్లు వచ్చేలా ఏర్పాటు చేయాలని కోరారు . కార్యక్రమంలో పేట మండలమాజీ డీలర్స్ అధ్యక్షులు పట్కరి పండరి పి వినోద్ కుమార్ నక్క సాయిలు శ్రీనివాస్ గౌడ్ సంగమేశ్వర్ అన్ని గ్రామాల డీలర్స్ పాల్గొన్నారు

# వనమహోత్సవం 100 శాతం పూర్తి చేయాలి

- ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాల ప్రోత్సాహం
- స్వచ్ఛంద సంస్థల సహకారంతో పర్యావరణ పరిరక్షణ
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 25 (సిరి న్యూస్):** జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాలను 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ పీ.ప్రావీణ్య ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాంక్ ఏర్పాటు చేసి, ఆన్లైన్‌లో నమోదు తప్పనిసరి చేయాలని సూచించారు. ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం (హోమ్ షేడ్స్)ను కూడా సమగ్రంగా పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాటిన ప్రతి మొక్క వృథా కాకూడదని, ప్రతి మొక్కను సంరక్షించడానికి బాధ్యత వహించాలని, వనమహోత్సవకార్యక్రమాన్ని నూరు శాతం పూర్తి చేయాలనిఅన్నారు. ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం (హోమ్ షేడ్స్)ను కూడా సమగ్రంగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రెండు వారాల్లో పట్టణాలు, గ్రామాల్లో శానిటేషన్ వ్యవస్థ అదుపులోకి తీసుకురావాలని అన్నారు.మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు కలిసి వసతి గృహాలను జాయింట్‌గా పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలి , విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో మౌలిక అవసరాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు.వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వసతి గృహాలు, పాఠశాలలు, కాలనీల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రతిరోజూ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి వేడుకలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పిలుపునిచ్చారు. కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి, వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతితో కలిసి మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పిలుపునిచ్చారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించడం వలన పర్యావరణానికి మేలు జరుగుతుందని, కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రజలు మట్టి గణపతులనే పూజించుకోవాలని సూచించారు.




### ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాల ప్రోత్సాహం

ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాలను ప్రోత్సాహించాలని కాలుష్య నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మట్టి విగ్రహాలు సహజంగా కరిగి పోయి నీరు, నేల స్వచ్ఛతను కాపాడతాయని, అందువల్లన ప్రతి కుటుంబం ఎకో ఫ్రెండ్లీ గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి అని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాలు చేపట్టి పర్యావరణ రక్షణకు తోడ్పాటును అందించిన స్వచ్ఛంద సంస్థలకు సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తోపాజి అనంతకిషన్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను ప్రతిష్టిద్దాం

- పర్యావరణాన్ని కాపాడదాం
- వినాయక ప్రతిమను ప్రతిష్టించాలనుకుంటున్నారా
- పోలీసుల ముందస్తు అనుమతి తప్పనిసరి
- శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి
- ఒకరి మత సాంప్రదాయాలను గౌరవించడమే మత సామరస్యం
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 25 (సిరి న్యూస్):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగలను పురస్కరించుకొని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఆయా మండల కేంద్రాలలో వివిధ మతాలకు చెందిన పెద్దలతో కమ్యూనిటీ లీడర్స్ తో పీస్ కమిటీలు నిర్వహించడం జరిగిందని, ఒకరి మాట సాంప్రదాయాలను మరొకరు గౌరవించి, శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. పర్యావరణానికి హాని కలిగించని, మట్టి వినాయకులను ప్రతిష్ఠించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. వినాయక ప్రతిమను ప్రతిష్టించదలచినవారు సంగారెడ్డి జిల్లా పోలీసులకు ఆన్లైన్https://policeportal.tspolice.gov.in/index.htm లింక్ ద్వారా సమాచారం అందించాలన్నారు. యస్.హెచ్.ఒ.లు ప్రతి మండపాన్ని ప్రత్యక్షంగా సందర్శించాలని, అక్కడ మండపాల వద్ద భద్రతపరమైన ఏర్పాట్లను పరిశీలించాలన్నారు. వినాయక ప్రతిష్ఠాపనకై ఏర్పాటు చేసే మండప నిర్మాణం రోడ్లపై చేపట్టకుండా, జనజీవనానికి ఇబ్బంది లేకుండా మండప యజమానులకు సూచించాలని అన్నారు. భద్రత దృష్ట్యా ప్రతి మండపం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని, ఎట్టి పరిస్థితులలోనూ పెద్ద శబ్దాలతో కూడిన లౌడ్ స్పీకర్స్, డి.జె. లకు అనుమతి లేదని, ఎవరైన డి.జె. ఏర్పాటు చేస్తే మండప నిర్వాహకులపై, డి.జె యాజమానులపై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని నిర్వాహకులకు సూచించాలన్నారు. మండప ఏర్పాట్లకు సంభందించి ప్రతి ఒక్కరూ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా పోలీసు అనుమతి తీసుకునేలా చూడాలని, మండపాల వద్ద మైకులు, స్పీకర్లను తక్కువ సౌండ్ తో, రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించేలా చూడాలని అన్నారు. నిమార్జనం రోజు చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉండే విధంగా సంభందిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. పాతనేరస్తులను, ముందస్తుగా బైండోవర్ చేయాలని, సమస్యలను సృష్టించే వారి పట్ల అప్రమత్తంగా ఉండి కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడరాదు అన్నారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియా ద్వారా వచ్చే పుకార్లను నమ్మరాదని, ఫార్వార్డ్ మెసేజ్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కుల మతాలకు అతీతంగా, శాంతియుత వాతావరణంలో పండగను జరుపుకోవాలని ఎస్పీ గారు జిల్లా ప్రజలకు సూచించారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారికి సంగారెడ్డి జిల్లా పోలీసుల సూచనలు సంగారెడ్డి జిల్లాలో వినాయక మండపాలను ఏర్పాటు చేయదలచిన ప్రతి ఒక్కరు తెలంగాణ పోలీసు https://policeportal.tspolice.gov.in/index.htm అనే లింక్ ద్వారా పోలీసు వారికి ముందస్తు సమాచారం తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ లింకులో సూచించిన వివరాలు పొందు



పరిచిన అనంతరం, పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుంది. ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలి. వినాయక మండపం ఏర్పాటు చేయదలచిన ప్రదేశం వివరాలతో పాటు నిమజ్జనం చేసే ప్రదేశం, రోజు, సమయం మరియు దారి వంటి వివరాలను కుడా ఈ లింక్ ద్వారా నమోదు చేయవలిసి ఉంటుంది. బహి రంగ ప్రదేశాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేసే మండప యజమానులు రహదారులపై, ప్రజలు తిరిగే రోడ్లపై మరియు కాలిబాటలపైన ప్రతిష్టించరాదు. మరియు ఎట్టి పరిస్థితులలోను జనజీవనానికి అంతరాయం కలిగించరాదు. వినాయక మండపాల వద్ద పూజా కార్యక్రమాలలో పాల్గొనే భక్తుల వాహనాల పా ర్కింగ్ కొరకు తగినంత దూరంలో, నిర్దేశించిన ప్రదేశాలలో పార్కింగ్ చేసుకొనె విధంగా పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలి. వినాయక మండప నిర్వాహకులు విద్యుత్ సరఫరాకై విద్యుత్ శాఖ నుండి ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలి. భారీ వర్షాల నేపథ్యంలో మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకొని, నాణ్యతతో కూడిన మండప నిర్మాణం చేపట్టాలన్నారు. మండపాల వద్ద మైకులు, స్పీకర్లను తక్కువ సౌండ్ తో, రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలి. ముఖ్యంగా భారీ శబ్దంతో ఉండే లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాట్లకు అనుమతి లేదు. ఎవరైనా లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల వద్ద, ప్రార్థనా మందిరాల వద్ద పెద్ద శాబ్దాలతో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయరాదు. మరియు ఇతర మతస్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వాక్యలు చేయడం, పాటలు పెట్టడం వంటివి చేయరాదు. వినాయక మండపాలను జాగ్రత్తగా చూసుకొనుటకు రాత్రి సమయంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు వాలంటీర్లు ఉండే విధంగా చూసుకోవాలి. వినాయక మండపాల వద్ద టపాకాయలను, మందుగుండు సామాగ్రిని ఉంచరాదు, మండపాల వద్ద కరెంట్ పోయినా, ఇబ్బంది లేకుండా ఎమర్జెన్సీ ల్యాంప్ అందుబాటులో ఉంచుకోవాలి. మండపాల వద్ద వీడియో రికార్డింగ్ కోసం సి.సి.టివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. వినాయక మండపాల వద్ద లక్కీ లాటరీ లేదా బలవంతపు చందాలు చేయకూడదు. వినాయక మంటపం దగ్గర మత్తు పదార్థములు సేవించడం, జూదం ఆడటం, ఇతర అసాంఘిక కార్యక్రమాలు చేయకూడదు. అలా ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వినాయక మంటపం వద్ద ఇసుక బస్తాలను, నీటి డ్రమ్ములు వంటి అగ్ని నిరోధకాలను అందుబాటులో ఉంచుకోవాలి. రాత్రి సమయంలో తనిఖీ చేయడానికి వచ్చే పోలీస్ అధికారికి మంటప వలంటీర్లు సహకరించాలి. మట్టి వినాయక విగ్రహాలను పెట్టడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మితిమీరిన విగ్రహ పరిమాణల వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది కావున విగ్రహ పరిమాణాలలో పరిమితులు పాంటించాలి. అత్యవసర సమయంలో, ఏదైనా సమాచారం ఉన్నా డయల్ 100 కు గాని, సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలి.

# యూరియా కోసం తప్పని తిప్పలు



- బారులు తీరిన రైతులు

**చేగుంట ఆగష్టు 25 (సిరి న్యూస్):** వారం రోజులుగా యూరియా కోసం తిప్పలు పడడం జరుగుతుందని, ఉదయం 5 గంటల నుండి వరుసలో నిలబడి ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు వాపోయారు, చేగుంట మండల కేంద్రంలో యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు ఉదయం ఐదు గంటల నుండి క్యూలో నిలబడ్డారు వ్యవసాయ అధికారులు రైతులను లైన్లో ఉంచి ఒక్కరికి ఒక్క యూరియా సంచి చొప్పున పోలీసుల పహారా మధ్య టోకెన్లను అందజేశారు,మహిళ రైతుల సైతం ఉదయం 5 గంటల నుండి వరుసలో ఉన్నామని ఇంటి వద్ద పనులు వదులుకొని యూరియా కోసం పడిగాపులు కాస్తున్నామని వాపోయారు, ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా యూరియా కోసం తిప్పలు తప్పడం లేదని, ఐదు ఎకరాలు ఉన్న రైతుకు కూడా ఒకే సంచి ఇవ్వడంతో ఇబ్బందులకు గురవుతున్నామని, యూరియా వేసే సమయానికి పంటకు యూరియా వేయకపోతే దిగుబడి ఎలా వస్తుందని, పది రోజులుగా యూరియా కోసం ఉదయం 5 గంటల నుండి వరుసలో నిలబడి ఇంటి వద్ద ఉన్న పనులన్నీ కూడా వదులుకొని రావాల్సి వస్తుందని రైతులు వాపోయారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు యూరియా తిప్పలు లేకుండా చూడాలని వారి కోరారు,

# సమస్యలను పరిష్కరించండి

- ఉప తహసీల్దార్‌కు వినతి
- బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్



**శివంపేట్ ఆగష్టు 25 ( సిరి న్యూస్) :** శివ్వంపేట మండలంలోని పలు సమస్యలపై మండల ఉప తహశీల్దార్ గారికి భారతీయ జనతాపార్టీ శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి, బీజేపీ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. శివ్వంపేట పట్టణంలోని చెరువు కట్ట మీదుగా పిల్లుట్ల, అల్లీపూర్, రత్నాపూర్, తాళ్లపల్లి తండా, కొత్తాపేట్ గ్రామాలకు వెళ్లడానికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అక్కడ బీటీ రోడ్డును వేసి ఆ సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు, మెదక్ జిల్లాలోని ఎక్కడ లేని విధంగా శివ్వంపేట మండలంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడడం వల్ల మండలంలోని పలు గ్రామాలలో ప్రధాన రహదారులు, ఇళ్ళు పూర్తిగా ధ్వంసం అయిపోయాయని మరియు ఈ అతి భారీ వర్షాలకు మండలంలోని రైతుల పంటలు మునిగి చాలా నష్టపోవడం జరిగిందని వారికి తగిన నష్టపరిహారాన్ని అందజేయాలని ఆయన అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేద ప్రజలకే మంజూరు చేయాలని చెప్పారు, రెవెన్యూ సదస్సుపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని మండల ఉపతహశీల్దార్ మహమ్మద్ షఫీయోద్దీన్ వినతి పత్రాన్ని అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు , జిల్లా కార్యదర్శి ఎరుకల భిక్షపతి , మాజీ సర్పంచ్ గోప్యా నాయక్ , మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ , సీనియర్ నాయకులు నర్సారెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , యువమోర్చా అధ్యక్షులు భాస్కర్, మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్, విఠల్ నాయక్, నర్సింలు, సుధాకర్, షాదుల్ల, మహేష్, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు రామ్ రెడ్డి, రాజు, బాల మల్లేష్, సికిందర్, భాస్కర్, రాంసింగ్ నాయక్, భిక్షపతి, రత్నాకర్, శివ శంకర్, అశోక్, రాజు, రవి కళ్యాణ్, చెన్నయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బైకును ఢీకొట్టిన కారు

- యువకుడు మృతి

**కౌడిపల్లి ఆగస్టు 25 (సిరి న్యూస్):** ముందు వెళ్తున్న బైకును వెనుక నుండి అతివేగంగా కారు ఢీ కొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం మండల కేంద్రమైన గ్రామ శివారు వద్ద చోటుచేసుకుంది ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హవేలీ ఘనాపూర్ గ్రామానికి చెందిన గుండా నరేష్ 27 హైదరాబాదులో ఓ ప్రైవేట్ కంపెనీలో సూపర్వైజర్ గా పని చేస్తున్నాడు ప్రతిరోజు హవేలీ ఘనపూర్ నుండి హైదరాబాద్ కి బైక్ పై వెళుతూ వస్తున్నాడు ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం హైదరాబాదులో విధులు నిర్వహించుకొని స్వగ్రామం బయలుదేరిన రేష్ కౌడిపల్లి గ్రామ శివారులోకి చేరుకోగానే వెనుక నుండి వస్తున్న కారు అతివేగంగా ఢీకొట్టడంతో నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ప్రవళిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు. కాగా మృతునికి మూడు నెలల కింద వివాహం జరిగింది.



# పేదల నాయకుడు కొరివి కృష్ణ స్వామి

- మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పల్లెబోయిన పున్నయ్య



**పెద్ద శంకరంపేట ఆగష్టు 25 (సిరి న్యూస్) :** భాగ్యనగర తొలి మేయర్ ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకులు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 138 వ జయంతి నీ పెద్ద శంకరంపేట లో నిర్వహించారు.. కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ముదిరాజ్ సంఘం జెండాను ఎగరవేశాలు.. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పళ్ళేబోయిన పున్నయ్య మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు జర్నలిస్టుగా పేదోళ్ల నాయకుడిగా ప్రజల మనసును దోచుకున్న మహా నాయకుడు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ అని హైదరాబాద్ తొలి మేయర్గా సేవలు అందించిన సమయంలో మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసి మహానగర అభివృద్ధికి బాటలు వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.. ముదిరాజ్ జాతి ఐక్యత కోసం ముదిరాజ్ మహాసభను సంఘాన్ని స్థాపించి కులం అభివృద్ధి కోసం ఎనలేని సేవలు అందించాలని గుర్తు చేశారు.. కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ స్ఫూర్తితో మనమంతా ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ముదిరాజులకు బిసిడి నుంచి బీసీ ఏ లోకి మార్చి తెలంగాణ ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు.. కృష్ణ స్వామి ముదిరాజ్ అందించిన పోరాట స్ఫూర్తితో బహుజనులమంతా రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు జోడు రవీందర్, గాండ్ల సంగమేశ్వర్, పల్లెబోయిన మాణిక్యం, ప్రేమ్ కుమార్, గాండ్ల సాయిలు, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కుక్కలదాడి

- పరిస్థితి విషమం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- 16 మందికి గాయాలు





**చేగుంట ఆగస్ట్ 25 (సిరి న్యూస్):** మాసాయిపేట మండల కేంద్రంలో సాయంత్రం వీధి కుక్కలు, స్థానికులపై దాడి చేశాయి, ఒక్కసారిగా దాడి చేయడంతో 16 మందికి గాయాలయ్యాయి, నలుగురి పరిస్థితి విషమంతో,తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు, సి హెచ్ సి సూపరెంట్ డాక్టర్ అమర్ సింగ్ పర్యవేక్షణలో గాయపడిన వారిని చికిత్స అందిస్తున్నామని అన్నారు, పట్టణంలో గంటన్నర వ్యవధిలో కుక్కలు బీభత్సం సృష్టించినాయని, కనిపించిన వారిపై విచక్షణ రహితంగా, దాడి చేయడంతో, అనిల్ కుమార్, సురేష్, శేఖర్, చంద్రయ్య, నితిన్, బాబు, సాయిలు, యాదిరెడ్డి, అవంతిక, లక్ష్మి, అనూష, సత్యనారాయణ, షబానా, మన్సుక్ దీక్షిత, వెంకటేష్, గాయాలయ్యాయి, వీరికి డాక్టర్ అమర్ సింగ్ అవసరమైన ఇంజక్షన్లు మందులు వేసినట్లు తెలిపారు, ఈ కథనంలో పట్టణ ప్రజల్లో నెలకొంది, పట్టణంలో రోజురోజుకీ పెరుగుతున్న వీధి కుక్కల సంఖ్యను నియంత్రించకపోతే ఇలాంటి సంఘటనలు పునరావృత్తం అవుతాయని స్థానికులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు, తక్షణమే అధికారులు స్పందించి కుక్కల నియంత్రణపై చర్యలు తీసుకోవాలి ప్రజలు డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 25 (సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని మహాత్మా జ్యోతిబా (బాలుర) సంక్షేమ వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి, వంటశాల, వంట సామగ్రి పరిశుభ్రతను తనిఖీ చేశారు. అలాగే విద్యార్థుల హాజరు, చదువు పురోగతి, అధ్యాపకుల హాజరు రిజిస్టర్లు, వసతి గృహ పరిసరాలు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యార్థులకు ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పించిందని, నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు ప్రతి రోజు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు రాత్రి భోజనంలో అందించిన ఆహార పదార్థాలు మెనూకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించారు. భోజనం సక్రమంగా అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. వసతి గృహాలలో అందుబాటులో ఉన్న తాగునీరు, టాయిలెట్స్ తదితర సదుపాయా లు పరిశీలించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థుల కు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధనరాజ్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

హైదరాబాద్ - నాందేడ్ నేషనల్ హైవేపై అండర్ పాస్లు, ఫ్లైఓవర్ల

# నిర్మాణం కోసం స్థల పరిశీలన

- వైద్యరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 25 (సిరి న్యూస్):** నేషనల్ హైవేపై రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు నిర్మించాలని పలుమార్లు నేషనల్ హైవే అథారిటీకి వైద్యరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విజ్ఞప్తి చేసారు. ఈ నేపథ్యంలో అండర్‌పాసుల, ఫ్లైఓవర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఎన్‌హెచ్ఏఐ ఇచ్చారన్నారు. అండర్‌పాసులు, ఫ్లైఓవర్లు ఎక్కడెక్కడ నిర్మించాలో నిర్ణయించడానికి ఎన్‌హెచ్ఏఐ ఉన్నతాధికారులు పరిశీలన కోసం వచ్చారన్నారు. యాక్సిడెంట్లు జరుగుతున్న ప్రాంతాలను స్వయంగా చూపించి, ఆయా ప్రాంతాల్లో అండర్‌పాసులు, ఫ్లైఓవర్ల నిర్మాణ ఆవశ్యకతను అధికారుకు మంత్రి వివరించారు. ముస్లాపూర్ బొడ్మెట్ పల్లి చౌరస్తా వద్ద యాక్సిడెంట్ స్పాట్లను అధికారులకు మంత్రి వివరించారు. ఎన్‌హెచ్ అధికారులను కూర్చోబెట్టుకుని, తానే స్వయంగా కారు నడుపుతూ అధికారులకు మంత్రి పలు సూచనలు చేసారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణికి 35 ఫిర్యాదులు



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 25 (సిరి న్యూస్):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అధికారులకు సూచించారు. కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 35 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ ఓ పద్మజ రాణిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దర్గాలో మంత్రి పూజలు



**ఆందోల్ ఆగస్టు 25 ( సిరిన్యూస్)** అన్నాసాగర్ దర్గాలో జరుగుతున్న ఉర్సే షరీఫ్ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై దర్గాలో మైనార్టీలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్, మైనార్టీ యూత్ నాయకులు చోటు ఖాన్, అబ్బాస్ అలీ, నజీర్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా పాఠశాలల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటించాలి

- సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఏఓను కలిసిన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 25 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో నూతనంగా ప్రారంభం అవుతున్న 59 పూర్వ ప్రాథమిక విద్యా పాఠశాలల్లో రూల్ అఫ్ రిజర్వేషన్స్ ను పాటించాలని కలెక్టరేట్ ఏఓ ఆంథోనీ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కావలసిన విద్యార్హతలను పరిగణలోకి తీసుకుంటూ ఆర్ ఓ ఆర్ పాటించి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగాఇంస్ట్రుక్టర్స్ ఆయాలను నియమించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్సి ఎస్టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి చవాన్ సుభాన్ సింగ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుర్రి చంద్రశేఖర్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య డా.మారుతీ పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక తరగతుల ప్రారంభం

- జిల్లా విద్యాశాఖాధికారి
- వెంకటేశ్వర్లు



**సదాశివపేట. ఆగస్టు. (సిరి న్యూస్)** సదాశివపేట మండలంలోని వెల్టూర్ ప్రాథమిక పాఠశాలో పూర్వ ప్రాథమిక (ప్రీప్రైమరీ) తరగతులను జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సోమవారం రోజున ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం 89 పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు, ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించడం దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థుల సంఖ్యను పెంచుకొనే అవకాశం ఉందని తెలిపారు. సదాశివపేట మండలంలో వెల్టూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ముందు రాబోయే రోజుల్లో కూడా జిల్లాలో చాలా ప్రాథమిక పాఠశాలలో, ప్రైమరీ తరగతులు ప్రారంభం కాబోతాయని తెలిపారు. మండల విద్యాధికారి ఎన్.శంకర్, మండల నోడల్ అధికారి సుధాకర్, కాంప్లెక్స్ హెచ్.ఎం రాజశ్రీ ,ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాల హెచ్.ఎంలు కుబ్యా నాయక్, రాం నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ సంగమేశ్వర్, విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల టీచర్స్,సిఆర్పిలు రాజేశ్వర్, నాగేష్ పాల్గొన్నారు.



# మట్టి గణపతే మహా గణపతి



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 25 (సిరి న్యూస్):** మట్టి గణపతే మహా గణపతి అన్న నినాదంతో పర్యావరణ పరిరక్షణలో బాగంగా వాసవి మా ఇల్లు - స్వచ్ఛంద సేవా సంస్థ, సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం చేస్తున్న ఉచిత మట్టి గణపతులు పంపిణీ కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటలకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ సబ్ - కలెక్టర్ ఉమా హారతి సమక్షంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మట్టి వినాయకులను పూజించినట్టయితే పర్యావరణాన్ని కాపాడినవారవుతారని, ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన వాసవి మా ఇల్లు వ్యవస్థాపక అధ్యక్షులు తోపాజి అనంత కిషన్ నీ, సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. మా ఇల్లు సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లూరి ప్రకాష్ వివరిస్తూ... గత 17 సంవత్సరాలుగా సంగారెడ్డి పట్టణ ప్రాంతంతో పాటు జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ప్రజలకు దాహార్తిని తీర్చడానికి రెండు వాటర్ ట్యాంకర్ల ద్వారా 100 రోజులు మంజీరా నీటినీ ఉచితంగా ప్రజలకు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు మ్యాడమ్ రాధాకిషన్, జూలకంటి బుచ్చిలింగం, కటుకం విజయ్, కొంపల్లి విద్యాసాగర్, అనుముల సంతోష్, నామా భాస్కర్, ఇరుకుళ్ళ ప్రదీప్ కుమార్, ఆమేటి మహేందర్, కన్నయ్య మనోహర్, మిరియాల పాండురంగం, రాచర్ల ప్రసాద్, దాచేపల్లి రవీందర్, డాక్టర్ రాధాకృష్ణ, ఆమెటి కృష్ణ, చంద్రిక కరుణాకర్, సుధాకర్, గంగేరి శ్రీహరి, బుస్సా శ్రీనివాస్, గాదె శివకుమార్, చంద్రశేఖర్, గుండా సత్యనారాయణ , గెల్లి వెంకటేశ్వర్లు, వినాయకులను తయారు చేసిన కాశీపూర్ కు చెందిన రమేష్ బాబు, మధు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ విభాగాలలో కాంట్రాక్ట్ పోస్టింగులు భర్తీ చేయాలి



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 25 (సిరి న్యూస్):** ఐఎన్టియుసి 3194 యూనియన్ జిల్లా కార్యవర్గము సంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో సుమారు 2 సం.రముల నుండి వివిధ విభాగాలలో పోస్టులు (నర్సింగ్ ఆఫీసర్స్, సపోర్టింగ్ స్టాఫ్, ఎంఎలా హెచ్పి, ఫార్మాసిస్ట్), ప్రాథమిక ఆరోగ్య కేంద్రములలో ఖాళీగా ఉండడం 24 గంటలు పనిచేయు పిహెచ్సీలలో నర్సింగ్ ఆఫీసర్స్ (3) చొప్పున షిఫ్ట్ సిస్టం ఉండాలి కాని ఒక్కరు లేదా ఇద్దరు చొప్పు న ఉండటముతో ప్రజలకు, గర్భిణీలకు ప్రసూతి సేవలను అందించడంలో నర్సిం గ్ స్టాఫ్కు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుం ది. ఖాళీల భర్తీ విషయంలో రాష్ట్ర వ్యాప్తం గా ఫిబ్రవరి 2014న కమీషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్, హైదరాబాద్ వారు అన్ని జిల్లాలకు నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదల చేసినారు, దానిలో భాగంగా సంగారెడ్డి జిల్లా డిఎం హెచ్ ఓ 26 ఫిబ్రవరి 2024 నాడు నోటిఫికేషన్ ఇచ్చి దరఖాస్తులు తీసుకొని భర్తీ చేయడం జరగలేదు. తిరిగి తేది 29 మార్చి 2025 నాడు 117 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి మెరిట్ లిస్టు కూడా పెట్టడము జరి గింది. కాని భర్తీ చేయడంలో తిరిగి తీవ్ర జాప్యము జరుగుతుంది. అందుచే జి ల్లాలోని ప్రజలకు, గర్భిణులకు ప్రసూతి సేవలు అందించడములో ఉద్యోగుల కు చాలా పనిభారము కలుగుతుంది. తేది 29 ఏప్రిల్ 2025 నాడు డిఎం అండ్ హెచ్ సంగారెడ్డి ఇచ్చిన వివిధ కాంట్రాక్ట్ పోస్టులను త్వరితగతిన భర్తీ చేసి జిల్లా ప్రజలు పనిచేయు ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యను పరిష్కరించగలరని కోరారు.

# ఇంటింటికి మొక్కల పంపిణీ

- **23వ వార్డు ఇన్చార్జి కోడూరి శరత్ చంద్ర.**



**సదాశివపేట. ఆగస్టు 25. (సిరి న్యూస్)** సోమవారం నాడు ఇంటింటికి మొక్కల పంపిణీ 23 వ వార్డు ఇన్చార్జ్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ఇన్చార్జి శరత్ చంద్ర మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటే చెట్లు తప్పనిసరిగా పెంచాలి. నేటి మొక్కే రేపటి చెట్టుగా ఎదుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద మొక్కలు తప్పనిసరిగా నాటాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటినట్లయితే మానవ మనుగడకు అవసరమైన ఆక్సిజన్ లభిస్తాయి అన్నారు. చెట్లు అధికంగా పెంచడం ద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసమై ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.పి వాణి, లక్ష్మి, ముగిటి భరత్ కుమార్ , వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే చెల్లించాలి

- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



**చేగుంట ఆగస్టు 25 (సిరి న్యూస్) :** గత ఐదు నెలల నుండి రేషన్ డీలర్లకు చెల్లించే కమిషన్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం తహసిల్దార్ శ్రీకాంత్ వినతిపత్రం అందజేశారు. ఏప్రిల్ నెల నుండి ఆగస్టు వరకు రావాల్సిన కమిషన్ ఇప్పటికీ రాలేదని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడు నెలల బియ్యాన్ని అదనంగా పంపిణీ చేసినట్టు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బియ్యాన్ని పంపిణీ చేసిన తమకు రావాల్సిన కమిషన్ ను ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు డీలర్లు అప్పుల పాలైనట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేరువేరుగా కాకుండా, పాత పద్ధతిలోనే కమిషన్ ను చెల్లించాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ముందుండే నాయకుడు తారా విష్ణువర్ధన్ రెడ్డి



**చిలిపిచెడ్ ఆగస్టు 25 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తారా విష్ణువర్ధన్ రెడ్డి తన తండ్రి అంజిరెడ్డి జ్ఞాపకార్థం చిట్కుల్ ప్రాథమిక, ఉన్నంత పాఠశాలకు బెంచీలు, కుర్చీలు, కంప్యూటర్ బ్యాండ్,టేబుల్, చిట్కుల్ గ్రామ పంచాయతికి వీధి లైట్లు ఎల్ఈడీ లైట్లు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా అందించారు రాజిరెడ్డి మాట్లాడుతూ చిలిపిచెడ్ మండలంలో సమాజిక సేవలో ముందుండే నాయకుడు నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారికి సహాయం చేయడంలో ముందుంటారు సామాజిక సేవ కలిగిన వ్యక్తి కలవారు ఇలాంటి వారితో రాజకీయం పట్ల రాజకీయ నాయకుల పట్ల విశ్వాసం పెరిగి నాయకులకు మంచి పేరు నాయకులలో మంచి స్ఫూర్తిని ఇస్తుంది నాయకులు విష్ణుని ఆదర్శంగా తీసుకోని సామాజిక సేవ చేయాలని అన్నారు ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సువాసిని రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డివిశ్వాంబరు,పాఠశాలఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి



**అందోల్ ఆగస్టు 25 (సిరి న్యూస్)** ఆ ందోల్- జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో 100 రోజుల కార్యాచరణ లో బాగంగా 84వ రోజు పారిశుద్ధ్య విభాగంలో కమీషనర్ ఏ.రవీందర్ ఆదేశానుసారము వన మహోత్సవము స్థానిక ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మెగా ప్లాంటేషన్ నిర్వహించారు. విద్యార్థులతో కలిసి మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్ మొక్కలు నాటారు. హోం స్టీడ్ మొక్కల పంపిణి మొదలగు కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ.రవీందర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యాదమ్మ , ఆర్. ఐ నారాయణ సీనియర్ అసిస్టెంట్ బి. శ్రీధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎ.వినయ్, ఇష్తాకర్ అలీ, లక్ష్మి నారాయణ, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# సీసీ కెమెరాలకు వాల్ సెన్సార్‌లను ఏర్పాటు చేసుకోవాలి

- బ్యాంకులలో భద్రతను బలోపేతం చేయాలి
- సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బ్యాంకులు, పోలీస్ శాఖ సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- ఖాతాదారులు ఎటువంటి పరిస్థితుల్లోనూ ఓటిపి, పిన్, పాస్‌వర్డ్‌లు ఇతరులకు చెప్పరాదు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 25 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ బ్యాంక్ లకు చెందిన మేనేజర్స్, అసిస్టెంట్ మేనేజర్లతో బ్యాంకుల భద్రత పై సమావేశాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. బ్యాంక్ లలో భద్రత, సైబర్ నేరాలలో రీఫండ్ ప్రక్రియలో స్పందించవలసిన తీరు, సైబర్ మోసగాళ్ల ఖాతాల ఓపెయింగ్ లో తీసుకోవలసిన చర్యల గురించి బ్యాంకర్స్ తో చర్చించడం జరిగింది. ప్రతి బ్యాంకులో ప్రధానంగా సిసిటీవి కెమెరాలు పనిచేసే విధంగా చూసుకోవాలని, సిసి కెమెరాలు సెన్సార్ మోషన్ ఉండే విధంగా చూడాలని, సెక్యూరిటీ అలారమ్స్ పనిచేస్తున్నాయ లేదా అని చెక్ చేసుకోవాలని సూచించారు. లైసెన్స్ ఆయుధాలు కలిగిన సిబ్బందిని సెక్యూరిటీ గా నియమించుకోవాలని అన్నారు. బ్యాంక్ నుండి పోలీసు స్టేషన్ ఎంత దూరంలో ఉందని, పోలీసు స్టేషన్, అధికారుల ఫోన్ నెంబర్స్ తదితర వివరాలను సిబ్బంది తెలుసుకొని ఉండాలని అన్నారు. తరుచూ సెక్యూరిటీ అడిట్స్ జరిగే విధంగా చూడాలని, ఆధునిక సాంకేతికతను కలిగిన సెన్సార్ లను బ్యాంక్ లలో అమార్చాలని, విలువైన సమాచారాన్ని అందరితో షేర్ చేయవద్దని సూచించారు. అత్యవసర సమయాలలో డైల్ 100 చేయాలన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి, బ్యాంక్ అధికారులు ఓటిపి లు అడగరని, అనవసర లింక్స్ షేర్ చేయరని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కొత్త అకౌంటు ఓపెనింగ్ కోసం వచ్చిన వ్యక్తుల ఫోన్ నంబర్స్, ఆధార్ తదితర వివరాలను అడిగిన తర్వాతనే ఖాతాను ఓపెన్ చేయాలని సైబర్ నేరగాళ్లు తప్పుడు ఫోన్ నెంబర్స్ తో అమాయక ప్రజల పేర్లతో ఖాతాలను తెరిచి, వివిధ రకాల సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ నేరాలలో బాధితులకు అంధించే రీఫండ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, రీఫండ్ ప్రక్రియలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. వివిధ రకాల బ్యాంక్, ఏటీఎం దొంగతనాలు, సైబర్ నేరాలకు సంబంధించి కేసు స్టడీ లను చెపుతూ.. అప్రమత్తంగా ఉండాలనై అదే విధంగా ప్రజలను అప్రమత్తం చేయాలని, సైబర్ మోసాల గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్ లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ మీటింగ్ నందు డి4సి డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్, వివిధ బ్యాంక్ లకు చెందన సుమారు 100 మంది మేనేజర్స్, అసిస్టెంట్ మేనేజర్స్ పాల్గొన్నారు.



# భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలి



**అందోల్ ఆగస్టు 25 (సిరి న్యూస్)** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అందోల్ విద్యార్థినీలకు షూ పంపిణీ చేశారు. టి.అర్జున్ మాట్లాడుతూ తన కుమారుడి జ్ఞాపకార్థం సందర్భంగా విద్యార్థినీలకు షూ పంపిణీ చేశాడు. మీరు చదువుతున్న చదువు భవిష్యత్తులో ఎంతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన అన్నారు, మీయొక్క తల్లిదండ్రులు మీపై ఎంతో ఆశ పెట్టుకొని చదివిస్తున్నారు. చదువులో పట్టుదల బాలికలదే పై చేయి ఎక్కడైనా ఉంటుందని అర్జున్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధాబాయి, మాధవి, సుశీల , పద్మజ, సువర్ణ, రాధిక, నజ్రిన్ ఫాతిమా, శ్రీలత, శిల్ప ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. షూ పంపిణీ చేసిన అర్జున్ కి ఉపాధ్యాయ బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# 63 లక్షల గంజాయి పట్టివేత

- ముగ్గురిపై కేసు నమోదు
- ఇద్దరి అరెస్ట్.. రెండు కార్లు స్వాధీనం
- ఏవోబి నుంచి మహారాష్ట్రకు తరలి వెళ్తున్న గంజాయి
- సంగారెడ్డి లో స్వాధీనం



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 25 (సిరి న్యూస్):** ఆంధ్ర ఒరిస్సా బార్డర్ నుంచి రెండు కార్లలో 122.85 కేజీల గంజాయిని తరలిస్తుండగా సంగారెడ్డి డిటిఎఫ్ టీం సోమవారం పట్టుకున్నారు. ఏవోబి నుంచి గంజాయి మహారాష్ట్రకు వెళుతుందనే సమాచారంతో సంగారెడ్డి కంది మండలం చేర్యాల గేటు వద్ద కాపు కాసి మహారాష్ట్రకు చెందిన వాహనాలను నిలిపి తనిఖీలు నిర్వహించారు. కార్లలో పైన చూస్తే.. ఏ రకమైనటువంటి గంజాయి కనిపించదు. కానీ కారు డిక్కీలోనూ కారు బాడీ కింద ప్రత్యేకమైనటు వంటి అరలు చేయించి గంజాయిని సరఫరా చేస్తున్న విషయాన్ని డిటిఎఫ్ సిఐ దుబ్బాక శంకర్, నజీర్ పాషా సిబ్బంది కలిసి చేదించారు. ఒక కారులో 69.5 కేజీలు, మరో కారులో 53.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అబ్దుల్ వహాబ్ సయ్యద్ మహారాష్ట్రకు చెందిన వ్యక్తి తో పాటు ఉమాకాంత్ సబర్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు.< చాంద్ మహమ్మద్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ మెదక్ డిప్యూటీ కమిషనర్ జ్. హరి కిషన్ సంగారెడ్డిలోని ఎక్సైజ్ ఎక్సైజ్ సూపరిడెంట్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. డిటిఎఫ్ టీం సభ్యులతో పాటు సంగారెడ్డి ఎక్సైజ్ సూపర్డెంట్ నవీన్ చంద్ర ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ కొనసాగింది. పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకున్నటువంటి సంగారెడ్డి డిటిఎఫ్ టీం ను ఎక్సైజ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షాన్వాస్ ఖాసీం అభినందించారు.

## వృద్ధురాలిని బెదిరించి పుస్తెలతాడు దొంగతనం

# నిందితుడి అరెస్ట్ చేసిన పోలీసులు

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 25 (సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణం ఓడిఎఫ్ కాలనీ, ద్వారకానగర్ లో ఆదివారం నాడు ఉదయం అందజ 06.30 గంటల సమయమున సండ హంసమ్మ భర్త:వెంకటేశ్వర్ రావు, వ.62 సం.రాలు, సంగారెడ్డి నివాసురాలు, తన ఇల్లు ఉడుస్తుండగా, ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి తన మొహానికి మాస్క్ ధరించి, తన ఇంటి బెడ్రూంలోకి వెళ్లి హంసమ్మను బెదిరించి, బెడ్రూంలో ఉన్న మంచం పై పడవేసి, హంసమ్మ నోటికి బనియన్ బట్ట అడ్డు పెట్టి, హంసమ్మ ఏమి చేయొద్దు, కొట్టొద్దు, అని బ్రతిమిలడగా, అట్టి గుర్తు తెలియని వ్యక్తి హంసమ్మ మేడలో నుండి రెండు వరుసల 5 తులాల బంగారు పుస్తెల తాడు దోచుకుని పారిపోయి నాడు.<నేర పరిశోదనలో భాగంగా, సంగారెడ్డి పట్టణ పోలీస్ సిసిఎస్ పోలీస్ సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పడి, నేరస్థుడి గురించి గాలింపు చర్యలు చేపట్టి, జిల్లా సీసీ కెమెరాల ఆధారంగా, నేరస్థుడు ఉపయోగించిన బైక్ ఆధారంగా, నేరస్తుడు కిరాయికి ఉంటున్న ఇల్లు వసంత నగర్ కాలనీ, సంగారెడ్డి నందు నేరస్తుడిని అదుపులోకి తీసుకుని, తన పేరు వివరాలు అడగగా తన పేరు కొకుంట్ల ప్రభాకర్ వసంత్ నగర్, సంగారెడ్డి కి చెందిన వ్యక్తి అని, పెళ్లి అయి ఇద్దరు మగపిల్లలు ఉన్నరని, ఈ మధ్యలో తను హోటల్ పెట్టి వ్యాపారం సరిగ్గా, నడవక అప్పుల పాలై, సులువుగా డబ్బులు సంపాదించాలనే దురాశతో, నేరస్తుడు కిరాయికి ఉంటున్న ఇంటికి కొద్ది దూరంలో, ఇద్దరు వృద్ధ దంపతులను గమనించి, అట్టి వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడు దోచుకోవాలనే ఆలోచనతో ముందస్తు పథకం ప్రకారం ఆదివారం నాడు ఇట్టి నేరానికి పాల్పడ్డట్లు తెలిపినాడు. తదుపరి నేరస్థుడి వద్ద నుండి రెండు వరుసల 5 తులాల బంగారు పుస్తెల తాడును స్వాదీన పర్చుకోనని పోలీసులు నేరస్తుడి ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడమైనది.